## మొక్క నాటిన అదనపు కలెక్టర్



మొక్క నాటుతున్న అదనపు కలెక్టర్

పాల్వంచ, సెప్టెంబర్ 19: స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక శ్రీనివాస కాలనీలోని డీఆర్‌సీసీ దగ్గర గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన మొక్క నాటారు. మున్సిపల్ కమిషనర్ ధాకూనాయక్, డీఈ స్వరూపరాణి, మేనేజర్ ఎల్వీ సత్యనారాయణ, ఏఈ రాము, ఎస్సై లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## కేవోసీ లారీల అడ్డగింత

టేకులపల్లి, సెప్టెంబర్ 19: కోయగూడెం ఉపరిత గని(కేవోసీ) నుంచి వివిధ ప్రాంతాలకు బొగ్గును తరలిస్తున్న లారీలను మండలంలోని దాస్‌తండా గ్రామస్తులు గురువారం రోడ్డుపై అడ్డంగా రాళ్లు పెట్టి అడ్డుకున్నారు. రోడ్డు నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతమున్న మట్టి రోడ్డుపై బొగ్గుల లారీల రాకపోకలతో దుమ్ము విపరీతంగా లేస్తున్నదని, ఇళ్లపై-మనుషులపై పడుతున్నదని, తమ ఆరోగ్యం దెబ్బతింటున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్య పరిష్కారానికి రోడ్డు త్వరగా నిర్మించాలని డిమాండ్ చేశారు.

## రేషన్ బియ్యం పట్టివేత

టేకులపల్లి, సెప్టెంబర్ 19: అక్రమంగా నిల్వ ఉంచిన 36 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అధికారులు బుధవారం పట్టుకున్నారు. సివిల్ సప్లై డీటీ ప్రభాకర్‌రావు తెలిపిన వివరాలు.. మండలంలోని సులానగర్, బేతంపూడి రేషన్ షాపుల నుంచి రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారంతో సివిల్ సప్లై అధికారులు, పోలీసులు కలిసి బుధవారం సులానగర్ రేషన్ షాపు నెంబర్-3ను తనిఖీ చేశారు. 27 క్వింటాళ్ల బియ్యం అక్రమంగా నిల్వ ఉన్నట్లు గుర్తించారు. బేతంపూడి రేషన్ షాప్-1ను కూడా తనిఖీ చేశారు. అక్కడ కూడా తొమ్మిది క్వింటాళ్ల బియ్యం అక్రమంగా నిల్వ ఉన్నట్లు గుర్తించారు. ఈ రెండు షాపుల్లోని మొత్తం 36 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనపర్చుకున్నారు. ఈ రెండు షాపులకు డీలర్‌గా ఉన్న సంతూలాల్‌పై 6ఏ కేసు నమోదు చేశారు. ఏఎస్‌వో ఆర్.వరదరాజు, డీటీ ప్రభాకర్‌రావు ఫిర్యాదుతో ఎస్సై పి.సురేష్ కేసు నమోదు చేశారు.

## మండల స్థాయి క్రీడల్లో రాధిక స్కూల్ ప్రతిభ

పినపాక (కరకగూడెం), సెప్టెంబర్ 19: మండలంలోని జానంపేట జడ్పీ హైస్కూల్‌లో మూడు రోజులుగా జరుగుతున్న మండల స్థాయి పాఠశాలల క్రీడల్లో ఈ బయ్యారం రాధిక హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. కబడ్డీ, వాలీబాల్ క్రీడల్లో ద్వితీయ బహుమతులు సాధించారు. అలాగే జోనల్ స్థాయి క్రీడలకు సీనియర్ విభాగంలో 7 గురు, జూనియర్స్ విభాగంలో 6 గురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ గంగిరెడ్డి మధుసూధన్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు జయసింహారెడ్డి, సంపత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ నిరోషలు పాల్గొన్నారు.

## విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా ఇంటర్ విద్యాధికారి వెంకటేశ్వరరావు

దుమ్ముగూడెం, సెప్టెంబర్ 19: ప్రతి విద్యార్థి అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి సీహెచ్.వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం ప్రతి తరగతి గదిలో అధ్యాపకుల తరగతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం అధ్యాపకులు, ప్రిన్సిపాల్‌తో సమీక్ష నిర్వహించి కళాశాల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణవేణి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాద్రి రామాలయంలో అన్నదానానికి వితరణ

భద్రాచలం, సెప్టెంబర్ 19: భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయంలో నిత్యాన్నదానం నిమిత్తం హైదరాబాద్‌లోని ఉప్పల్ హేమ్‌నగర్‌కు చెందిన భక్తుడు గురువారం ఆలయ అధికారులకు వితరణ అందించారు. ఉప్పల్ హేమనగర్‌కు చెందిన భక్తుడు గుమ్మలూరి రమణమూర్తి అన్నదానానికి రూ.50వేలు విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మహిళా చట్టాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎస్సై విజయలక్ష్మి

భద్రాచలం, సెప్టెంబర్ 19: మహిళా చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని భద్రాచలం పట్టణ ఎస్సై విజయలక్ష్మి అన్నారు. గురువారం ఐద్వా పట్టణ కమిటీ మూడవ మహాసభలో భాగంగా ఐద్వా నాయకురాళ్లు పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనను ప్రారంభించిన ఎస్సై అనంతరం మాట్లాడుతూ.. మహిళలందరూ ఐక్యంగా తమ హక్కుల కోసం నినదించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ, ఐద్వా మహిళా నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

భద్రాచలం, సెప్టెంబర్ 19: భద్రాచలం దివ్యక్షేత్రంలోని బేడా మండపంలో అర్చకులు గురువారం స్వామివారికి నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధాన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్య బలిహరణ, నిత్యపూజలు జరిపారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటరు జాబితాపై అభ్యంతరాలకు ఆహ్వానం..!





సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవోలు మహాలక్ష్మి(అన్నపురెడ్డిపల్లి), రవీందర్‌రావు(టేకులపల్లి), అశోక్(చంద్రుగొండ)

అన్నపురెడ్డిపల్లి/టేకులపల్లి/చంద్రుగొండ/చుంచుపల్లి/జూలూరుపాడు/లక్ష్మీదేవిపల్లి/ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 19: స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో ఓటరు జాబితాలను అధికారులు సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుత జాబితాలపై అభ్యంతరాలుంటే ఈ నెల 21వ తేదీ లోపు తెలపాలని కోరుతున్నారు. ఇందులో భాగంగానే, అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీడీవోలు గురువారం తమ కార్యాలయాల్లో సమావేశాలు నిర్వహించారు. మార్పులు-చేర్పులు-సవరణలను రాతపూర్వకంగా తెలపాలని కోరారు.

**అన్నపురెడ్డిపల్లిలో..**

ఎంపీడీవో మహాలక్ష్మి నిర్వహించిన సమావేశంలో తహసీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్, ఎంపీవో షబ్నా, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**టేకులపల్లిలో..**

టేకులపల్లిలో ఎంపీడీవో జి.రవీందర్‌రావు సమావేశం నిర్వహించారు. ఎంపీవో గణేష్ గాంధీ, సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రావు, నాయకులు కోరం సురేందర్, భూక్యా దేవానాయక్, బోడ బాలూనాయక్, గుగులోత్ రాంచందర్, బోడ మంగీలాల్, ధర్మపురి బ్రహ్మాచారి, ఇస్లావత్ రెడ్యానాయక్, బాలాజీ, ఈది గణేష్, రవి, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.



చుంచుపల్లి : మాట్లాడుతున్న ఎంపీడీవో అశోక్

**చంద్రుగొండలో..**

చంద్రుగొండలో ఎంపీడీవో అశోక్ సమావేశం నిర్వహించారు. అభ్యంతరాలను పరిశీలించిన తర్వాత ఈ నెల 28న తుది జాబితాను ప్రకటించనున్నట్లు చెప్పారు. నాయకులు దార వెంకటేశ్వరరావు, దారం గోవిందరెడ్డి, మాలోత్ బోజ్యానాయక్, బోగి కృష్ణ, ఐలూరి రామిరెడ్డి, ఎస్‌కె.ఉమర్, పెద్దిని వేణు, గుగులోత్ శ్రీనివాస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

**చుంచుపల్లిలో..**

చుంచుపల్లిలో ఎంపీడీవో అశోక్ సమావేశం నిర్వహించారు. ఎంపీవో సత్యనారాయణ, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**జూలూరుపాడులో..**

జూలూరుపాడులోని మండల పరిషత్ కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులతో ఎంపీడీవో కరుణాకర్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. ఎంపీవో తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

**లక్ష్మీదేవిపల్లిలో..**

లక్ష్మీదేవిపల్లిలో వివిధ పార్టీల నాయకులతో ఎంపీడీవో చలపతిరావు సమావేశం నిర్వహించారు. ఎంపీవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**ఇల్లెందులో..**

మండలంలోని అన్ని పార్టీల నాయకులతో ఎంపీడీవో ధన్‌సింగ్ సమావేశం నిర్వహించారు. ఎంపీవో చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న కరుణాకర్ రెడ్డి(జూలూరుపాడు), చలపతిరావు(లక్ష్మీదేవిపల్లి), ధన్‌సింగ్(ఇల్లెందు)

## హమ్మయ్య.. పిల్లలు క్షేమంగా ఉన్నారు..!

అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 17: 'హమ్మయ్య.. మా పిల్లలు క్షేమంగా ఉన్నారు..!' అనుకుంటూ.. ఆ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నారు. అసలేం జరిగిందంటే... స్థానిక బాలుర జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలోని తొమ్మిదోతరగతి పిల్లలు ఇద్దరు బుధవారం పాఠశాలకు వెళ్లారు. సాయంత్రం ఇళ్లకు చేరుకోలేదు. దీంతో తల్లిదండ్రులు తీవ్ర భయాందోళనతో ఉపాధ్యాయులతో చెప్పారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి గ్రామం మొత్తం గాలించినప్పటికీ ఆచూకీ దొరకలేదు. దీంతో వారు పోలీస్ స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేసేందుకు సిద్ధమయ్యారు. అంతలోనే, ఆ పిల్లలిద్దరూ తమ వద్దకు వచ్చినట్లుగా బంధువుల నుంచి తల్లిదండ్రులకు సమాచారం అందింది. అప్పటి వరకూ తీవ్ర భయాందోళనతో ఉన్న ఆ ఉపాధ్యాయులు-తల్లిదండ్రులు.. 'హమ్మయ్య.. మా పిల్లలు క్షేమంగా ఉన్నారు..'' అనుకుంటూ, తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నారు.

**ఎందుకు వెళ్లారంటే...**

పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు జరుగుతున్నాయి. సెలవు రోజున పిల్లలతో పీఈటీ కసరత్తు చేయించారు. ఆ తర్వాత కొద్దిసేపటికి, ఈ ఇద్దరూ ధూమపానం చేస్తుండగా చూశామంటూ తోటి విద్యార్థులు మరుసటి రోజున ప్రధానోపాధ్యాయురాలు హరితతో చెప్పారు. ఆ ఇద్దరు విద్యార్థులను ఆమె మందలించి, తల్లిదండ్రులను తీసుకురావాలని గట్టిగా చెప్పారు. అంతే.. ఆ ఇద్దరు విద్యార్థులు భయపడ్డారు. అందులోని ఓ విద్యార్థి బంధువులు.. ఆంధ్రప్రదేశ్‌లోని నర్సీపట్నంలో ఉన్నారు. ఇద్దరూ కలిసి అక్కడకు చేరుకున్నారు. ఈ సమాచారాన్ని ఆ బంధువులు అశ్వారావుపేటలోని తల్లిదండ్రులకు తెలిపారు. వీరు అక్కడకు వెళ్లి ఆ ఇద్దరు పిల్లలను తీసుకొచ్చారు.

## మండల స్థాయి క్రీడలు ప్రారంభం



క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎంఈవో సమ్మయ్య

సారపాక, సెప్టెంబర్ 19: బూర్గంపహాడ్ మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలను ఎంఈవో సున్నం సమ్మయ్య గురువారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం, మండల జోనల్ గేమ్ కన్వీనర్ రవిలాదేవి, ఎస్టీఫ్ జిల్లా సెక్రటరీ నరేష్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చిన్యా, జాతీయ క్రీడాకారుడు గోనెల నాని, సీనియర్ లెక్చరర్ నాగేశ్వరరావు, విద్యాసాగర్, కొత్తగూడెం పీడీ వేణుగోపాల్, పీఈటీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గండ్లు పూడ్చించి న్యాయం చేయాలి



తహసీల్దార్ ముజాహిద్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతులు

సారపాక, సెప్టెంబర్ 19: పంట భూములు నీరందక ఎండిపోతున్నాయి.. వరదలకు పడిన గండ్లు పూడ్చించి న్యాయం చేయాలని కిన్నెరసాని కాలువ ఆయకట్టు రైతులు గురువారం తహసీల్దార్ ముజాహిద్‌కు వినతిపత్రం అందజేశారు. మండల పరిధిలోని అంజనాపురం, పినపాక పట్టీనగర్, వేపలగడ్డ, ఉప్పుసాక గ్రామాలకు చెందిన ఆయకట్టు రైతులు కిన్నెరసాని కాలువ కింద వరి, మిర్చి పంటలు సాగు చేస్తున్నారు. ఇటీవల కురిసిన అధిక వర్షాలకు ఒడ్డుగూడెం వద్ద మూడు చోట్ల గండ్లు పడి నీరంతా వృథాగా పోయాయన్నారు. గండ్లు పడిన ప్రదేశాల్లో మరమ్మతులు చేయించి పంటలను కాపాడాలని కోరారు. స్పందించిన తహసీల్దార్ ముజాహిద్ ఇరిగేషన్ అధికారులకు ఫోన్ చేసి గండ్లు పడిన ప్రదేశంలో మరమ్మతులు చేపట్టాలని సూచించారు. వినతిపత్రం అందించిన వారిలో రైతులు వాల్యా, రాజు, ప్రవీణ్, బాల్యం, రాముడు, తేజావత్ భిక్షం, శంకర్‌బాబు, భూక్యా శ్రీను, టి.గోవింద, టి.లచ్చిరాం, డి.బాలాజీ, భూక్యా జనార్ధన్, వినోద్‌కుమార్ ఉన్నారు.

## మానసికోల్లాసానికి క్రీడలు దోహదం : ఎమ్మెల్యే పాయం

మణుగూరు టౌన్, సెప్టెంబర్ 19: మానసికోల్లాసానికి క్రీడలు దోహదం చేస్తాయని, గెలుపోటములను సమభావంతో తీసుకోవాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం జడ్పీ హైస్కూల్‌లో మండల క్రీడోత్సవాల ప్రారంభ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యార్థులకు మెరుగైన విద్యనందించేందుకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తోందన్నారు. అనంతరం విద్యార్థులకు పరిచయం చేసుకుని వాలీబాల్ ఆడి క్రీడలు ప్రారంభించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నాగశ్రీ, స్వర్ణజ్యోతి, పీరినాకి నవీన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో



గుండాల పీహెచ్‌సీని పరిశీలిస్తునన డీఎంహెచ్‌వో

గుండాల, సెప్టెంబర్ 19: గుండాల ప్రాథమిక వైద్య కేంద్రాన్ని గురువారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ భాస్కర్‌నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలకు వైద్య సేవలు ఎలా అందుతున్నాయో రోగులను అడిగి తెలుసుకున్నారు. అలాగే రికార్డులను పరిశీలించారు. పీహెచ్‌సీలో స్టాఫ్ కొరత ఉన్నందున వెంటనే భర్తీ చేస్తానని హామీ ఇచ్చారు. ఆస్పిరేషన్ బ్లాక్ ప్రోగ్రామ్‌లో భాగంగా మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న ఎన్‌సీడీ స్క్రీనింగ్ టెస్ట్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మనీష్ రెడ్డి, మొరళీకృష్ణ పాల్గొన్నారు.

## కుంగిన సీతారామ ప్రాజెక్టు కాల్వ సైడ్‌లైనింగ్



కుంగిన సీతారామకాలువ సైడ్ లైనింగ్

అశ్వాపురం, సెప్టెంబర్ 19: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మొండికుంట సమీపంలో సీతారామ ప్రాజెక్టు కాలువ సైడ్ లైనింగ్ నిర్మాణం సుమారు 15 మీటర్ల వరకు కాంక్రీట్‌తో సహా కొట్టుకుపోయింది. వెంటనే సైడ్ లైనింగ్ నిర్మాణం త్వరితగతిన చేపట్టాలని స్థానిక రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై సీతారామ ప్రాజెక్టు డీఈ శ్రీనివాస్‌ను 'నమస్తే' వివరణ కోరగా భారీ వర్షానికి సైడ్ లైనింగ్ కట్ట తెగిపోవడం వల్ల కాల్వ సైడ్‌లైనింగ్ దెబ్బతిన్నదని, సంబంధిత కాంట్రాక్టర్ చేత వెంటనే మరమ్మతులు చేయిస్తామని తెలిపారు.

## నియోజకవర్గంలో తహసీల్దార్లు బదిలీ

సారపాక, సెప్టెంబర్ 19: పినపాక నియోజకవర్గవ్యాప్తంగా నలుగురు తహసీల్దార్లు బదిలీ అయారు. పినపాక తహసీల్దార్ తోట శ్రీనివాసరావు గుండాలకు, గుండాల తహసీల్దార్ మేకల ఇమ్మానుయేల్ బూర్గంపహాడ్‌కు, బూర్గంపహాడ్ తహసీల్దార్ ముజాహిద్ టేకులపల్లికి, టేకులపల్లి తహసీల్దార్ నాగభవానీ అశ్వాపురం మండలానికి, అశ్వాపురం తహసీల్దార్ స్వర్ణ చుంచుపల్లికి బదిలీ అయ్యారు.

## సారపాకలో ఎన్నికలు జరపండి



జిల్లా సహాయ ఎన్నికల అధికారికి తీర్మానపత్రం ఇస్తున్న అఖిలపక్షం నాయకులు

సారపాక, సెప్టెంబర్ 19: పారిశ్రామిక ప్రాంతంగా ఉన్న సారపాకకు స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని మండల అఖిలపక్షం నాయకులు తీర్మానం చేసి ఆ కాపీని జిల్లా ఎన్నికల సహాయ అధికారి, ఎంపీడీవో జమలారెడ్డికి గురువారం అందజేశారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎన్నికల డ్రాఫ్ట్ ఫొటో ఓటరు జాబితాలో అభ్యంతరాలపై రాజకీయ పార్టీల నేతలతో నిర్వహించారు. అనంతరం అఖిలపక్ష నాయకులు సారపాక పంచాయతీకి ఈ సారైన ఎన్నికలు నిర్వహించాలని అఖిలపక్ష నాయకులు సమష్టిగా తీర్మానం చేశారు. గోపిరెడ్డి రమణారెడ్డి, దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, చల్లా వెంకటనారాయణ, బెల్లంకొండ వాసుదేవరావు, భజన సతీశ్, బత్తుల వెంకటేశ్వర్లు, తాళ్లూరి జగదీశ్వరరావు, చుక్కపల్లి బాలాజీ, పేరాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా అభ్యంతరాలపై సమావేశం

సారపాక, సెప్టెంబర్ 19: బూర్గంపహాడ్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం మండలంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో జిల్లా సహాయ ఎన్నికల అధికారి, ఎంపీడీవో జమలారెడ్డి సమావేశం నిర్వహించారు. జాబితాలో ఎలాంటి అభ్యంతరాలున్నా 21వ తేదీలోగా రాతపూర్వకంగా తమకు తెలియజేయాలని సూచించారు. జాబితాలో ఎలాంటి అభ్యంతరాలున్నా వాటిని తమ దృష్టికి తీసుకువస్తే సరిచేయిస్తామన్నారు. సమావేశంలో ఎంపీవో సునీల్‌శర్మ, సూపరింటెండెంట్ రవీంద్రబాబు, యూడీసీ రఘు, గోపిరెడ్డి రమణారెడ్డి, దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, బెల్లంకొండ వాసుదేవరావు, చల్లా వెంకటనారాయణ, భజన సతీష్, బత్తుల వెంకటేశ్వర్లు, తాళ్లూరి జగదీశ్వరరావు, పూలపెల్లి సుధాకర్‌రెడ్డి, బానోతు శ్రీను, చుక్కపల్లి బాలాజీ, పేరాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

I, MOHAMMED AALE IMRAN BAKSH S/O. MOHAMMED RASOOL BAKSH, R/O. 4-51, MASJID ROAD, LAXMIDEVIPALLY, KOTHAGUDEM, BHADRADRI KOTHAGUDEM DIST, TELANGANA-507101. Changed my Minor Daughter's Name From MOHAMMAD FATHIMA THUZZAHRA (OLD NAME) TO MOHAMMED AMREEN FATHIMA (NEW NAME). KMM

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

## సంక్షిప్తం

### క్రీడాసంబురాలు ప్రారంభం



ప్రారంభిస్తున్న జీఎం జాన్ ఆనంద్

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 19: పట్టణంలోని జేకే కాలనీ సింగరేణి పాఠశాల మైదానంలో క్రీడాసంబరాలను ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు కలిసి ప్రారంభించారు. ఎస్వోటు జీఎం బొల్లం వెంకటేశ్వర్లు, ఎంఈవో కృష్ణయ్య, ఎంఎన్‌వో స్వామి, క్రీడల కన్వీనర్ ఎల్.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

### ఎఫ్‌డీఆర్ నిధులు మంజూరు

అశ్వారావుపేట, సెప్టెంబర్ 19: నియోజకవర్గానికి రహదారుల మరమ్మతుల కోసం రూ.27.62 లక్షల ఎఫ్‌డీఆర్ నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తెలిపారు. అశ్వారావుపేటకు రూ.24.62 లక్షలు, దమ్మపేటకు రూ.1.20 లక్షలు, అన్నపురెడ్డిపల్లికి రూ.1.80 లక్షలు కేటాయించినట్లు చెప్పారు. ఆయన గురువారం విలేకరులకు ఈ వివరాలు వెల్లడించారు.

### వైద్య శిబిరం

అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 19: మండలంలోని భీముని గూడెంలో గురువారం వైద్య శిబిరాన్ని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక నిర్వహించారు. జ్వర పీడితులను పరీక్షించి మందులు ఇచ్చారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమల బెడద లేకుండా చూసుకోవాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రజలను కోరారు.

### రుణ మాఫీపై మాట తప్పిన ప్రభుత్వం

అశ్వారావుపేట, సెప్టెంబర్ 19: రైతుల రూ.2 లక్షల రుణం మాఫీ చేస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం మాట తప్పిందని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు విమర్శించారు. ఆయన గురువారం తన క్యాంప్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రైతుల 'చలో ప్రజాభవన్' పిలుపుతో ప్రభుత్వం వణుకుతున్నదని, నాయకులను అరెస్ట్ చేస్తున్నదని మండిపడ్డారు.

### తాలిపేరు కాలువలో మొక్కలు తొలగింపు



కాలువలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగిస్తున్న దృశ్యం

పర్ణశాల, సెప్టెంబర్ 19: దుమ్ముగూడెం మండల పరిధిలోని తాలిపేరు కాలువలో పెరిగిన పిచ్చి మొక్కలను ఆపరేషన్ అండ్ మెయింటనెన్స్‌లో భాగంగా గురువారం ఇరిగేషన్ శాఖ అధికారులు తొలగించారు. కాలువలో మొక్కలు విపరీతంగా పెరిగి ఉండడంతో చివరి పొలాలకు నీరు అందడం లేదని అంజుబాక నుంచి సుబ్బారావు పేట వరకు ఉన్న తాలిపేరు కాలువలో అడ్డుగా ఉన్న మొక్కలను తొలగించినట్లు అధికారులు తెలిపారు.

### డ్రైనేజీ నిర్మాణ పనుల అడ్డగింత

చంద్రుగొండ, సెప్టెంబర్ 19: తమ ఇండ్లను, ఇండ్ల స్థలాలను మింగేసే డ్రైనేజీని నిర్మించవద్దంటూ చంద్రుగొండలోని చంద్రుగొండ-జూలూరుపాడు రోడ్డు ప్రాంత వాసులు కొందరు గురువారం ఆర్‌అండ్‌బీ ఏఈ లకన్‌నాయక్‌ను అడ్డుకున్నారు. నోటీసులు ఇవ్వకుండా డ్రైనేజీ నిర్మాణ పనులు ఎలా చేపడతారని ప్రశ్నించారు.

### సమస్యల పరిష్కారానికి విజ్ఞప్తి

పాల్వంచ, సెప్టెంబర్ 19: రాజీవ్ ఆరోగ్యశ్రీ విభాగంలో ఆరోగ్య మిత్రలుగా పనిచేస్తున్న తమ సమస్యలను పరిష్కరించాలంటూ ఎమ్మెల్యే, ఎంపీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా స్పందన లేదని ఈ ఆరోగ్య మిత్రల సంఘం అధ్యక్షుడు కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. డీపీవో క్యాడర్, ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు ఇవ్వాలని కోరారు.

### పాఠశాలల జోనల్ స్థాయి క్రీడాపోటీలు

రామవరం, సెప్టెంబర్ 19: పాఠశాలల జోనల్ స్థాయి క్రీడాపోటీలు ఈ నెల 23, 24 తేదీల్లో రుద్రంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతాయని హెచ్‌ఎం బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

### దివ్యాంగులకు బస్ పాస్ కౌంటర్

రామవరం, సెప్టెంబర్ 19: దివ్యాంగులకు ఆర్టీసీ బస్ పాస్ కౌంటర్‌ను రుద్రంపూర్ పంచాయతీ కార్యాలయంలో గురువారం ప్రారంభమైంది. శుక్రవారం కూడా కొనసాగుతుంది. పంచాయతీ సెక్రటరీ నరేందర్, సిబ్బంది సలీం, శ్రీదేవి, కేస్లీ తదితరులు పాల్గొన్నారు.

### క్రీడాపోటీలు ప్రారంభం

టేకులపల్లి, సెప్టెంబర్ 19: ప్రతిభావంతులైన క్రీడాకారులను జిల్లా స్థాయికి ఎంపిక చేసేందుకు స్థానిక మండల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోటీలను ఎంఈవో ఠాగూర్ రాంసింగ్ గురువారం ప్రారంభించారు. కాంప్లెక్స్ హెచ్‌ఎంలు రామారావు, రవి పాల్గొన్నారు.

### 'పీజీటీ' దరఖాస్తులకు ఆహ్వానం

అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 19: స్థానిక మైనార్టీ గురుకుల పాఠశాలలో పీజీటీ (ఇంగ్లిష్) అవుట్ సోర్సింగ్ పోస్టుకు మహిళా అభ్యర్థుల నుంచి ఈ నెల 25 నాటికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ టి.సంగీత ఓ ప్రకటనలో తెలిపారు. పీజీ, బీఎడ్ (ఇంగ్లిష్ మెథటాలజీ), మూడేళ్ల బోధనానుభవం ఉండాలని పేర్కొన్నారు.

### 'ఏచూరి'కి నివాళి

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 19: ఇల్లెందులోని వినోభా బావే కాలనీలో గురువారం సీపీఎం నేత సీతారాం ఏచూరి సంతాప సభను ఆ పార్టీ నాయకుడు అబ్దుల్ నబి నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నాయకులు మన్యం మోహన్‌రావు, సుల్తానా, మరియా, కడారి వెంకటమ్మ, రాజు, సత్యనారాయణ, మమత, కీర్తి పోషయ్య, నాగయ్య పాల్గొన్నారు.

### హెచ్‌ఐవీపై అవగాహన

దమ్మపేట, సెప్టెంబర్ 19: ఎయిడ్స్, హెచ్‌ఐవీపై స్థానిక ఆదర్శ మహిళా మండలిలో గురువారం అవగాహన సదస్సును వైఆర్‌జీ కేర్ లింక్ వర్కర్ స్కీం సూపర్‌వైజర్ కావేరి నిర్వహించారు. హెచ్‌ఐవీ బాధితులను చిన్నచూపు చూడడం శిక్షార్హమవుతుందని చెప్పారు.

### ఆటో బోల్తా

జూలూరుపాడు, సెప్టెంబర్ 19: మండలంలోని సాయిరాంతండా సమీపంలో గురువారం కొత్తగూడెం వైపు వెళుతున్న లారీని ఓవర్‌టేక్ చేసే క్రమంలో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఆటో డ్రైవరైన వికారాబాద్ జిల్లా లింగన్నపాలెం గ్రామస్తుడు కె.కృష్ణయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. ఆటలో ఉన్న అతడి స్నేహితుడు స్వల్పంగా గాయపడ్డాడు. వీరిద్దరూ వివాహ వేడుకకు వచ్చి తిరిగి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కొత్తగూడెం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కేసు నమోదైంది.